క్లుప్తంగా

గ్రావెల్ రోడ్డు పనులకు శంకుస్థాపన



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న నాయకులు

గొలుగొండ : పాకలపాడు పంచాయతీ శ్మశాన వాటిక నుండి ఏటిగైరంపేట పంచాయతీ వెంకటాపురం గ్రామం వరకు మట్టి రోడ్డు నిర్మాణం కోసం బుధవారం శంకుస్థాపన నిర్వహించారు. సర్పంచ్ పద్మ, ఎంపీటీసీ లక్ష్మీదుర్గ, వైఎస్సార్‌సీపీ నాయకులు, పంచాయతీ రాజ్‌శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ రోడ్డు నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరయింది. అల్లు రమేష్, యాళ్ల నాయుడు, మేడిశెట్టి చంటి, పెద బాబులు, గోవింద్ పాల్గొన్నారు.

పాకలపాడులో వైఎస్సార్ కంటి వైద్య శిబిరం

గొలుగొండ: పాకలపాడులో బుధవారం పేదలకు వైఎస్సార్ కంటి వెలుగులో భాగంగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. విశాఖకు చెందిన శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పంచాయతీ నుండి సుమారు 80 మంది రోగులు హాజరయ్యారు. వీరిలో 35 మందికి ఆపరేషన్ అవసరమని వైద్యులు సురేష్ తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్మృతివనం నిర్మాణానికి భూమిపూజ

నాతవరం : అంబేడ్కర్ విగ్రహం వద్ద రూ. 4 లక్షలతో స్మృతివనం మాదిరిగా పార్కు ఏర్పాటు చేస్తున్నామని వల్లంపేట సర్పంచ్ ఇట్టంశెట్టి శ్యామల, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఇట్టంశెట్టి శ్రీను తెలిపారు. బుధవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. పంచాయతీ నిధులతో పార్కు నిర్మాణం చేస్తామన్నారు. ఈ పనులు ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ సహకారంతో జరుగుతున్నాయన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు రాంప్రసాద్, గ్రామ పెద్దలు, అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఫేర్‌వెల్‌డే

రోలుగుంట : మండలం జె.నాయుడుపాలెం, బుచ్చింపేట గ్రామాల్లో గల జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో బుధవారం ఫేర్‌వెల్‌డే కార్యక్రమాలను హెచ్‌ఎంలు డి.రమేష్‌కుమార్, ఎ.శేఖర్ ఘనంగా నిర్వహించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీస్తాయన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి, భరతనాట్యం, సినిమా పాటల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సర్పంచ్ బగుడు వెంకటరమణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లు రికవరీ

నర్సీపట్నం : బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు చోరీ అయిన సెల్‌ఫోన్లు రివరీ చేశామని టౌన్ సీఐ కాంతికుమార్ తెలిపారు. టౌన్ పరిధిలో ఏడు సెల్‌ఫోన్లు పోయినట్టు ఫిర్యాదులు అందగా క్రైమ్ టీం సిబ్బంది పోయిన సెల్‌ఫోన్లు రికవరీ చేశారు. వాటిని ఫిర్యాదుదారులకు అందజేసినట్లు సీఐ తెలిపారు. ఎస్సైలు సుధాకర్, మహేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు మాడుగులలో మరిడిమాంబ తీర్థం



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు

మాడుగుల : మాడుగులలో వెలసిన మరిడిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరగనుంది. తీర్థానికి సంబంధించిన గోడపత్రికను తారువాలోని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులు బుధవారం ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ తీర్థమహోత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. పంచాడ అమ్మతల్లినాయుడు, సతీష్, భీశెట్టి మోదినాయుడు, పొలిమేర వెంకట రమణ, చిన్నయ్యానాయుడు, బి. సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణీ

మాడుగుల : మండలంలో గాదిరాయి గ్రామంలో బుధవారం ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ యువకులు, హైస్కూల్ విద్యార్థులు, ఎలిమెంటరీ, అంగన్‌వాడీ కేంద్రాలకు ఆట వస్తువులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంటకోట జగన్నాథరావు, పత్రే రామునాయుడు, అద్దేపల్లి జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

చెప్పాడు.. చేసి చూపించాడు

నేను బాగుండాలి.. నాతో పాటు అందరూ బాగుండాలనే సదాశయంతో సీఎం జగన్ సాగిస్తున్న పాలన స్వర్ణయుగం దిశగా పరుగులు తీస్తోంది. పేదలు, దీనులు, ఆపన్నహస్తం కోసం ఎదురు చూసే వారందరికీ నేనున్నానంటూ సీఎం జగన్ భరోసా కల్పిస్తున్నారు. వారేం కావాలని అడగాలనుకుంటారో నోరు తెరిచి చెప్పేలోగానే వారి మనసు తెలిసినట్లు.. బిడ్డ ఆకలి గుర్తెరిగిన తల్లిలా అందజేస్తున్నారు. అందుకే నాయకుడంటే ఇలా ఉండాలి.. పాలన అంటే ఇలా చేయాలని అన్ని వర్గాల వారు ముక్తకంఠంతో నినదిస్తున్నారు.



పేదలకు పట్టాలిస్తున్న మండల నాయకులు (ఫైల్)

- సీఎం జగన్‌కు పేద సాగుదారుల కృతజ్ఞతలు
- గొలుగొండలో 234 మందికి బంజరు పోడు భూమి పట్టాల అందజేత
- 20 ఏళ్ల కల సాకారమైందని లబ్ధిదారుల సంబరాలు

గొలుగొండ: బంజరు భూముల్లో సాగు చేసి.. తుప్పా డొంక కొట్టి జీవనోపాధి పొందే తమకు ఆ భూమిపై హక్కు కల్పించాలని ఏళ్ల తరబడి పేదలు పోరాటం చేసినా ఎవరూ పట్టించుకోలేదు. కానీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదలు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు పంపిణీ చేస్తామని చెప్పి.. చేసి చూపించారు. దీంతో మండలంలోని పేద రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

20 ఏళ్ల నుండి పోరాటం..

మండలంలో బంజరు భూముల్లో వ్యవసాయం చేస్తున్న సాగుదారులు పట్టాలు కావాలని 20 ఏళ్ల నుండి పోరాటం చేశారు. 2004లో చోద్యం గ్రామానికి చెందిన 40 మందికి అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి హయాంలో పట్టాలు వచ్చాయి. అప్పటి నుండి ఇటీవల కాలం వరకు ఈ మండలంలో ఒక్క పట్టా కూడా ఎవరికీ జారీ చేయలేదు. ఈ సందర్భంగా పోడు భూములకు పూర్తిస్థాయిలో పట్టాలు ఇవ్వాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జారీ చేసిన ఆదేశాల మేరకు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పోడు వ్యవసాయం చేస్తున్న ప్రతి ఒక్కరికీ పట్టాలు పంపిణీ చేయాలని మండల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అప్పట్లో దివంగత నేత వైఎస్సార్ కాలంలో పట్టాలు రాగా ప్రస్తుతం సీఎం జగన్ ప్రభుత్వంలోనే తమకు మేలు జరిగిందని పేదలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నిరుపేదలకు ఎంతో మేలు..

గొలుగొండ మండలంలో 234 మంది సాగుదారులకు పట్టాలు అందాయి. చోద్యంలో 123 మందికి, గాదంపాలెంలో 8 మందికి, పప్పుశెట్టిపాలెంలో 31 మందికి, పాగచెట్లపాలెంలో 22 మందికి, కొమిరలో 1, కొత్తమల్లంపేటలో 18 మందికి, అమ్మపేటలో 10 మందికి, నల్లంకిలో 11 మందికి, నాగన్నదొరపాలెంలో 10 మందికి రెండు రోజుల క్రితం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, ఆర్డీవో జయరాం, నాయకుల సమక్షంలో పట్టాలు పంపిణీ నిర్వహించారు.

ఎన్నో ప్రయోజనాలు..

బంజరు పోడు భూముల్లో వ్యవసాయం చేస్తున్న రైతులకు ఈ పట్టాలతో ఎన్నో ఉపయోగాలు చేకూరనున్నాయి. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి రాయితీ, బ్యాంక్ నుండి రుణాలు, తుపాన్లు, ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు పంట నష్టం వంటి సాయం పొందే వీలుంటుంది.



చోద్యంలో పండగ వాతావరణం



చోద్యం గ్రామంలో 180 మంది నిరుపేద కుటుంబాలకు ఎటువంటి భూములు లేవు. 20 ఏళ్ల క్రితం మహానేత వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో 40 మందికి పట్టాలు వచ్చాయి. మళ్లీ ఇప్పుడు సీఎం జగన్, ఎమ్మెల్యే గణేష్ దయతో ఒక్కసారే 123 మందికి పట్టాలు వచ్చాయి. సీఎం జగన్‌కు, ఎమ్మెల్యే గణేష్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం.

– సుర్ల బాబ్జి, వైస్ ఎంపీపీ, చోద్యం

సీఎంకు రుణపడి ఉంటాం..



చోద్యం గ్రామంలో ఇంత మంది పేదలకు పట్టాలు ఇచ్చిన సీఎం జగన్‌మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్‌కు రుణపడి ఉంటాం. గ్రామంలో పేదలందరికీ న్యాయం జరిగింది. జీవితంలో ఇంత గొప్ప ఫలితం మరెప్పుడూ పొందలేదు. అర్హత ఉంటే చాలు ఆదుకుంటున్న సీఎం జగన్ పరిపాలన అద్భుతమని చెప్పాలి.

– మొసరి రఘు, లబ్ధిదారు, చోద్యం

అర్హులందరికీ పట్టాలిచ్చాం..



గొలుగొండ మండలంలో అర్హత ఉండి బంజరు భూముల్లో సాగు చేసుకుంటున్న అందరికీ పట్టాలు పంపిణీ చేశాం. ఈ కార్యక్రమానికి అధికారులు సహకరించారు. గొలుగొండ మండలంలో 234 మందికి అందజేశాం. పేదల కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకం పెట్టి వారికి న్యాయం చేశారు.

– పెట్ల ఉమాశంకర్ గణేష్, ఎమ్మెల్యే

విజయీభవ..



విద్యార్థులను ఆశీర్వదిస్తున్న ఉపాధ్యాయులు

నర్సీపట్నం : ఇష్టంతో చదివితే విజయం మీ సొంతమవుతుందని, లక్ష్య సాధనకు శ్రమనే ఆయుధంగా మలుచుకోవాలని ఎంజేపీ బీసీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.వెంకటరెడ్డి పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. ఈ నెల 18 నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభంగా కానున్న నేపథ్యంలో బుధవారం తల్లితండ్రులచే ఆశీర్వాద కార్యక్రమం నిర్వహించారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విజయీభవ అంటూ దీవించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణతతో పాటు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ జి.బాబ్జి, గురుభవాని రాంబాబు, పేరెంట్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు రజని, శ్రీదేవి, పద్మ, సత్తిబాబు, శివ, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసింది అయ్యన్న కాదు.. ఎమ్మెల్యే గణేషే



విలేకరులతో మాట్లాడుతున్న నాగాపురం గ్రామ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నేతలు

గొలుగొండ: నాగాపురం పంచాయతీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసిన ఘనత నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌కే దక్కుతుందని స్థానిక సర్పంచ్ యలమంచిలి రఘురాం, వైఎస్సార్‌సీపీ నేతలు అన్నారు. మంగళవారం రాత్రి అయ్యన్న తనయుడు విజయ్ మాట్లాడుతూ నాగాపురం గ్రామంలో 2014 నుండి 2019 వరకు అయ్యన్న రూ. 8 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని తెలిపారని, అయ్యన్న మంత్రిగా పనిచేసిన సమయంలో జన్మభూమి కమిటీ ఏర్పాటు చేసి రూ. 8 కోట్ల అభివృద్ధిలో రూ. 4 కోట్లు టీడీపీ నేతల జేబుల్లోకి వెళ్లాయని ఆరోపించారు. సీఎం జగన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గణేష్ ఇప్పటి వరకు రూ. 14 కోట్ల 56 లక్షలు ప్రజలకు నేరుగా అందించారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు గంట్ల బుచ్చిబాబు, లంక శివనారాయణ, అప్పన చిన్న, యర్రా దివానం తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలి

నాతవరం : సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని ఎంపీడీవో జాగరపు రాంబాబు అన్నారు. మండలంలో గన్నవరం సచివాలయాన్ని ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లకు పలు అంశాలు వివరించి అంకితభావంతో పని చేయాలన్నారు. తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గన్నవరం పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొర్లె వరహాలబాబు, సర్పంచ్ బొడ్డు సత్యనారాయణ, ఉప సర్పంచ్ లగుడు నాగబాబు, పంచాయతీ కార్యదర్శి హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

తారురోడ్డు నిర్మాణానికి రూ. 78 లక్షల మంజూరు

చీడికాడ : మండలంలోని వరహాపురం రోడ్డు నుంచి దిబ్బపాలెం జంక్షన్ మీదుగా దిబ్బపాలెం, వీఆర్‌ఆర్ పేట (బుచ్చెయ్యపేట మండలం) రోడ్డు వరకు తారురోడ్డు నిర్మాణానికి రూ. 78 లక్షలు మంజూరైనట్లు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. 2006లో నిర్మించిన ఈ రోడ్డు మాడుగుల, చోడవరం నియోజకవర్గాలకు ప్రధాన లింకురోడ్డు అని తెలిపారు. అయితే నాటి నుంచి నేటి వరకు ఈ రోడ్డుకు మరమ్మతులు లేకపోవడంతో శిథిలమైందని చెప్పారు. ఇప్పుడు ఈ రోడ్డు నిర్మాణానికి రూ. 78 లక్షల మంజూరు కావడంతో రాకపోకలకు వెసులుబాటుగా ఉంటుందన్నారు.

ఘనంగా పట్టాలమ్మతల్లి పండగ

రావికమతం : బుడ్డిబంద గ్రామంలో శ్రీపట్టాలమ్మ తల్లి పండగ బుధవారం ఘనంగా నిర్వహించారు. భారీ విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అమ్మవారి పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీల్లో గుమ్మాళ్లపాడు, పీఎస్‌పేట, పాడేరు జట్లు విజేతలుగా నిలిచి వరుసగా రూ.10 వేలు, రూ.7 వేలు, రూ.5 వేలు చొప్పున నగదు బహుమతులు గెలుచుకున్నాయి.

టెన్త్ విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

దేవరాపల్లి : మండల విద్యాశాఖ అధికారి బి.పడాల్ దాస్, జేసీఎస్ మండల కన్వీనర్, జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ సభ్యుడు కె.వి.రమణ, ప్రజా స్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మండల అధ్యక్షుడు కొరుపోలు శ్రీను, సుప్రిం 20 మంది టెన్త్ విద్యార్థులకు బుధవారం పరీక్షల మెటీరియల్ అందజేశారు. ఎంఈవో పడాల్‌దాస్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న పరీక్షల్లో ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

రోలుగుంట : బుచ్చింపేట జెడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు అనిమిరెడ్డి రమణ, ఎస్.లక్ష్మీనారాయణ, సబ్బవరపు చంటి రూ. లక్షా 50 వేల వ్యయంతో విద్యా వేదిక భవనాన్ని నిర్మించారు. వీరిని సర్పంచ్ ఉలబాల చంద్ర, ఎంపీటీసీ సత్యవతి బుధవారం ఘనంగా సత్కరించారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ రవిబాబు, గ్రామ మాజీ సర్పంచ్ చీపురుపల్లి వెంకునాయుడు, వైఎస్సార్‌సీపీ మండల శాఖ ఉపాధ్యక్షుడు ఉలబాల రాము, పార్టీ సీనియర్ నాయకుడు దాలినాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు కొండలరావు పాల్గొన్నారు.

ఘనంగా పోతురాజుబాబు విగ్రహ ప్రతిష్ట

మాడుగుల రూరల్ : అవురువాడ పంచాయతీ శివారు అణుకురు గ్రామంలో నూతనంగా నిర్మించిన పోతురాజుబాబు విగ్రహాన్ని బుధవారం శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్, సర్పంచ్ గుప్పేశ్వరి, ఎంపీటీసీ సభ్యుడు కృష్ణందొర తదితరులు పాల్గొన్నారు. దేశం పార్టీ నాయకుడు పైలా ప్రసాదరావు రూ. 10 వేలు ఆలయ కమిటీకి అందజేసి పూజలు చేశారు. స్థానిక నాయకులు, ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జాగ్రత్తలతో అగ్నిప్రమాదాల నివారణ

మాడుగుల రూరల్ : తగిన జాగ్రత్తలు తీసుకుంటే వేసవిలో అగ్ని ప్రమాదాలు నివారించవచ్చునని మాడుగుల అగ్నిమాపక కేంద్రం ఎస్ఎఫ్‌వో వి. రాజేశ్వరరావు పేర్కొన్నారు. వి.వి.అగ్రహారం ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులకు బుధవారం అగ్ని ప్రమాదాల నివారణ, గ్యాస్ వినియోగంలో ఇబ్బందుల గురించి అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎస్ రామారావు, ఫైర్‌మేన్ వి. మణికంఠ, సిబ్బంది చిన్నంనాయుడు, వరహాలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కేంద్ర బలగాల కవాతు

రావికమతం : సార్వత్రిక ఎన్నికల కోడ్ రానున్న నేపథ్యంలో పగడ్బందీగా కోడ్ అమలు, ఎన్నికల నిర్వహణకు కేంద్ర సాయుధ బలగాలు మండలానికి బుధవారం చేరుకున్నాయి. కొత్తకోట సీఐ అప్పలనాయుడు ఆధ్వర్యంలో రావికమతం, గొంప, గుమ్మాళ్లపాడు గ్రామాల్లో కవాతు నిర్వహించారు.

సీడీసీ చైర్మన్ 'సుంకర'కు అభినందనలు

మాడుగుల రూరల్ : సీడీసీ చైర్మన్‌గా నియమితులైన సుంకర శ్రీనివాసరావును ఎం. కోడూరు సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు, ఎం. కోడూరు పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొల్లవిల్లి రాజేశ్, నాయకులు పడాల అప్పలనాయుడు, పోతిన జగదీశ్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, పార్టీ శ్రేణులు అభినందించారు.

ఓటు అడిగే హక్కు వైఎస్సార్‌సీపీకే ఉంది

రోలుగుంట : జెడ్పీటీసీ పోతల లక్ష్మీ రమణమ్మ నివాసంలో బుధవారం నేను సిద్ధం.. నా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని స్థానిక నాయకులు మద్దు శివ, పీఏసీఎస్ అధ్యక్షుడు తాతబాబు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధి చేసిన మనకే ప్రజలను ఓటు అడిగే హక్కు ఉందన్నారు. ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, ధర్మశ్రీ తనయుడు సూర్య తెలిపారు. రుత్తల నానిబాబు, అల్లు ఎర్రినాయుడు, బల్లా త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు కోసం వస్తే నిలదీయండి..

బుచ్చెయ్యపేట : ఏం మేలు చేసిందని తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ఇంటింటికీ వస్తున్న టీడీపీ నాయకుల చొక్కాలు పట్టుకుని ప్రశ్నించాలని జెడ్పీటీసీ దొండా రాంబాబు తెలిపారు. బుధవారం నేను సిద్ధం, నా బూత్ సిద్ధం సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో టీడీపీ నాయకులు డ్వాక్రా, రైతు రుణ మాఫీ చేస్తామని, బ్యాంకుల్లో ఉన్న బంగారు నగలు విడిపించి ఇస్తామని మాయమాటలు చెప్పారన్నారు. జగనన్న అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. కోపరేటివ్ అధ్యక్షుడు సుంకరి శ్రీను, మాజీ సర్పంచ్ సుంకరి గాంధీ నాయకులు శనివాడ అప్పారావు, పాతాళ సత్తిబాబు, జీకే, పినపోలు రామునాయుడు, సత్తిబాబు, మాణిక్యం, సూర్య ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చరిత్రాత్మకం



కాశీపురంలో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి : జగనన్న కాలనీల్లో ఇంటి పట్టాలు పొందిన లబ్ధిదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయడం చారిత్రాత్మకమని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు అన్నారు. ఈ మేరకు కాశీపురంలో 62 మందికి ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను ఆయన బుధవారం అందజేశారు. నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకంలో పైసా ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులంతా సీఎం జగన్, డిప్యూటీ సీఎం బూడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు, మండల అధ్యక్షుడు బూరె బాబురావు, జేసీఎస్ మండల కన్వీనర్ కె.వి.రమణ, వీఆర్వో అప్పారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నాగాపురంలో..



పట్టాలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి

గొలుగొండ: నాగాపురంలో 125 మందికి రిజిస్ట్రేషన్ ఇళ్ల పట్టాలను నర్సీపట్నం మార్కెట్ యార్డు చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు సుర్ల గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి అందజేశారు. అలాగే గ్రామంలో రూ.25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. సర్పంచ్ యలమంచిలి రఘురామచంద్రరావు, బుచ్చిబాబు, వరహాలు పాల్గొన్నారు.

గోవాడ, అంకుపాలెం గ్రామాల్లో..

చోడవరం : గోవాడ, అంకుపాలెం, బెన్నవోలు గ్రామాల్లో 248 మంది లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు విప్ ధర్మశ్రీ బుధవారం పంపిణీ చేశారు. అదే విధంగా అంకుపాలెంలో ఇంటింటి కుళాయిలను ప్రారంభించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, తహసీల్దార్ వేణుగోపాలరావు, ఎంపీపీ గాడి కాసు, సర్పంచ్‌లు నాగులాపల్లి రాంబాబు, మూడెడ్ల శంకరరావు, మొల్లి ఈశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు మొల్లి సోమునాయుడు, హౌసింగ్ ఏఈ రమణ మూర్తి పాల్గొన్నారు.

పెదబొడ్డేపల్లిలో..

నర్సీపట్నం: పెదబొడ్డేపల్లిలో జగనన్న కాలనీ ఇంటి



గోవాడలో రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న ప్రభుత్వ కరణం ధర్మశ్రీ

లబ్ధిదారులకు మున్సిపల్ చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేశారు. ఈ సచివాలయం పరిధిలో రూ.9 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రూ.6 కోట్లతో 30 అడుగుల రోడ్డును త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామన్నారు. వార్డు కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం, కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మాడుగులలో..

మాడుగుల : మండలంలో 18 గ్రామాలకు చెందిన 322 మంది లబ్ధిదారులకు ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ తహశీల్దార్ కార్యాలయంలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వేమవరపు రామధర్మజ, పట్టణ అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మాడుగులలో పట్టాలు పంపిణీ చేస్తున్న రాజారామ్, రామధర్మజ

నూతన భవనాల ప్రారంభం

మాకవరపాలెం : మండలంలోని రాచపల్లిలో రూ.24 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం, రూ.22 లక్షలతో నిర్మించిన హెల్త్ క్లినిక్ భవనాలను ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, జెడ్పీటీసీ పెట్ల సత్యవేణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పెట్ల భద్రాచలం, సచివాలయ మండల కన్వీనర్ చిటికెల రమణ, పార్టీ యూత్ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు నాయుడు, మండల అధ్యక్షుడు పిల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పుత్తడిగైరంపేట..

గొలుగొండ: పుత్తడిగైరంపేట చిన్న గ్రామ పంచాయతీలో సుమారు రూ. కోటితో నిర్మించిన గ్రామ సచివాయలం, ఆర్బీకే కేంద్రం, విలేజ్ క్లినిక్‌ను మండల వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, పుత్తడిగైరంపేట సర్పంచ్ పత్తి రమణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మీదుర్గ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రసాద్, స్థానిక అధికారులు, వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.



రాచపల్లిలో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ఆట స్థలం అభివృద్ధికి రూ. 5 లక్షలు మంజూరు

రావికమతం : కొత్తకోట హైస్కూల్ గ్రౌండ్‌లో ఆట స్థలం అభివృద్ధికి రూ. 5 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో ఆట స్థలం అభివృద్ధికి బుధవారం స్థానిక సర్పంచ్ కోన లోవరాజు, డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, ముఖ్య నాయకులు పందల దేవా, ఎంపీటీసీ పూడి దేవ తదితరులు భూమిపూజ చేశారు. సామాజిక సాధికార యాత్రలో భాగంగా కొత్తకోట హైస్కూల్‌ను వైవీ సుబ్బారెడ్డి సందర్శించినప్పుడు క్రీడా స్థలాన్ని అభివృద్ధి చేయాలని పలువురు విద్యార్థులు ఆయనను కోరగా రూ.5 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నిధుల విడుదల కాపీని హెచ్‌ఎం నాగేశ్వరరావుకు స్థానిక నాయకులు అందించారు. పార్టీ మండల కార్యదర్శి శీలం శంకర్రావు, లేగా ఉష తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



సత్యవతికి చెక్కు అందజేస్తున్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

దేవరాపల్లి : పెందుర్తికి చెందిన పాపాన సత్యవతికి రూ. 1.50 లక్షల సీఎం సహాయ నిధి చెక్కును తారువ క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన సత్యవతి భర్త కోటేశ్వరరావు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందడంతో డిప్యూటీ సీఎంను కలిసి తన దీనస్థితి చెప్పుకుంది. ఆమె పరిస్థితికి చలించిన ఆయన ఈ విషయం జగన్ దృష్టికి తీసుకెళ్లి సీఎంఆర్ఎఫ్ నుండి రూ. 1,50,000 మంజూరు చేయించి అందజేశారు.

ఆంజనేయస్వామి ఆలయం ప్రారంభం

మాకవరపాలెం: మండలంలోని లచ్చన్నపాలెం శివారు దాలింపేటలో ఆంజనేయస్వామి ఆలయానికి నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రారంభోత్సవం చేశారు. దాలింపేటలో రూ.10 లక్షల టీటీడీ నిధులతో ఈ ఆలయం నిర్మించారు. మండలంలో 30కి పైగా ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్టు ఆయన చెప్పారు. ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, లచ్చన్నపాలెం మాజీ సర్పంచ్ పోతల వెంకునాయుడు, పార్టీ నాయకులు బొడ్డు నాయుడు, మూకల బాలకృష్ణ, ఎంపీడీవో చంద్రరావు, ఈవోపీఆర్‌డీ సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.